

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 182 | పేజీలు - 08 | వెల - 05/- | మంగళవారం 30-06-2026


భూసారాన్ని పరిరక్షించాలి: అసోసియేట్ డీన్



# ప్రభుత్వ సేవలు సులభతరం..

## ఫిర్యాదులకు 'మనమిత్ర': సీఎం ఆదేశాలు

**మూడు నెలల్లో రాష్ట్రంలోని 3,000 ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి డెడ్‌లైన్**




- ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ ద్వారా వాయిస్ మెసేజ్‌లతో సహా ఫిర్యాదుల స్వీకరణ
- సెక్రటరీలు, హెచ్ఓడీలు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలని సర్క్యులర్
- 'నవచేతన' కింద పిల్లల ఎదుగుదలపై రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ కార్యక్రమం

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, పరిపాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలు, సేవలు పొందడంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి, ప్రక్రియలను సులభతరం చేయాలని ఆయన స్పష్టం చేశారు. నేడు అమరావతి సచివాలయంలోని రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో నిత్యం సంబంధాలుండే శాఖల్లో సేవల సరళీకరణపై

మిగతా 2లో

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే

## తెలంగాణ అభివృద్ధి: బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

● రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని నితిన్ నబిన్ ధీమా ● యువతకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శ ● స్టార్టప్‌లతో యువత ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని వెల్లడి ● నిర్ణయాత్మక నాయకత్వంతోనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న బీజేపీ చీఫ్

2



తెలంగాణ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, 'డబుల్ ఇంజిన్ సర్కార్' వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేడు ఘట్‌కేసర్ సమీపంలో జరిగిన 'వికసిత్ భారత్ స్టూడెంట్ కాంక్లేవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నితిన్ నబిన్ మాట్లాడుతూ.. "ప్రస్తుత యువతరం (+వఅ ్ర) దేశ వ్యతిరేక ఆలోచనలతో కాకుండా, దేశ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. కొందరు క్రీడల్లో, మరికొందరు స్టార్టప్‌లతో తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్మిస్తున్నారు. దేశంలో 2.25 లక్షల మంది యువత స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ సృష్టికర్తలుగా మారారు" అని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని, సంస్కృతిని ప్రశ్నించేవారు నిజమైన యువతరం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# సీజేపీ ఉద్యమానికి సీపీఐ(ఎం) సంఘీభావం

- అన్ని సంక్ష?భాలకూ ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యుడు
- న్యాయబద్ధమైన డిమాండ్లతో పోరాటం
- సోనమ్ వాంగ్ చుక్ దీక్ష? శిబిరాన్ని సందర్శించిన ఎంఎ బేబీ, బృందా కరత్
- పదో రోజుకు 'కాక్రోచ్' ఆందోళనలు

మిగతా 2లో

న్యూఢిల్లీ దేశంలో న్యాయం కోసం విద్యార్థులు, యువతతో జరిగే ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీక్‌కు జవాబుదారీతనం వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థి-యువజన ఉద్యమానికి, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు సీపీఐ(ఎం) సంఘీభావం తెలిపింది. దేశంలో విద్యా వ్యవస్థ పూర్తిగా



# కొడంగల్‌లో 33 వేల

## డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి... వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత




- దేశ వ్యాప్తంగా ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందన్న కవిత
- బోధన్ లో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని వెల్లడి

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని... దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కేవలం 800 ఓట్లను మాత్రమే తొలగించారని కవిత విమర్శించారు. కానీ తాము క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. అక్కడ ఏకంగా 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తేలిందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతోనే గెలిచారని.. ఈ డూప్లికేట్ ఓట్లతోనే ఆయన గెలిచారా? అనే అనుమానం తమకు ఉందన్నారు.

మిగతాది 2లో

# సాయికృష్ణ కేసులో కీలక పరిణామం...

**ఏసీపీ కార్యాలయంలో లొంగిపోయిన హెడ్ కానిస్టేబుళ్లు**

● సాయికృష్ణ కేసులో కీలక మలుపు ● ఆటోలో సూర్యారావుపేటలోని ఏసీపీ కార్యాలయానికి వచ్చిన నిందితులు ● పోలీసులు ఎదుట లొంగుబాటు ● త్వరలోనే కేసు ఓ కొలిక్కివచ్చే అవకాశం



2

విజయవాడ నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

### జగన్ పాలనలో రాయలసీమలో

# రక్తపుటేరులు పారాయి: బీసీ జనార్దన్

**అభివృద్ధికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని కితాబు**



- కూటమి ప్రభుత్వంలో రాయలసీమ అభివృద్ధిలో దూసుకుపోతోందన్న జనార్దన్
- గొడ్డలి పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని వ్యాఖ్య

గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి బీసీ జనార్దన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో రాయలసీమలో రక్తపుటేరులు పారాయని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రాయలసీమ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని... ఇక్కడ పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. "రప్పా.. రప్పా.. నరుకుతాం అంటూ ఫ్యాక్షన్ డైలాగులు చెబుతుంటే ఏ పారిశ్రామికవేత్త అయినా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారా?" అని జగన్‌ను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. ఆ భయానక వాతావరణం వల్లే గతంలో ఉన్న పరిశ్రమలు కూడా ఏపీని వదిలి పారిపోయాయని మండిపడ్డారు.

మిగతాది 2లో

### వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను

# తెలియజేసిన సీతక్క



2

● జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క ● కొత్త పథకం ప్రవేశపెడితే మొత్తం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని వ్యాఖ్య ● పీఎం ఆవాస్ యోజన కింద తక్షణమే గృహాలను మంజూరు చేయాలని విన్నపం

వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న

### ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి..

# పెబ్బేరు వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా



- మంత్రాలయం నుంచి వనపర్తికి బస్సు వస్తుండగా ప్రమాదం
- తీవ్రంగా గాయపడ్డ 10 మంది ప్రయాణికులు
- క్షతగాత్రులకు పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స

మిగతాది 2లో

# సీజేపీ ఉద్యమానికి సీపీఐ(ఎం) సంఘీభావం

కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ జంతర్ మంతర్ వద్ద పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, ఆ పార్టీ సీనియర్ నాయకురాలు బృందా కరత్ సందర్శించారు. ఈ సంద ర్భంగా వాంగ్‌చుక్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్యం తదితర విషయాలు అడిగి తెలుసు కున్నారు. అలాగే సీజేపీ వ్యవస్థా పకుడు అభిజీత్ దీప్కేతో కూడా మాట్లాడిన సీపీఐ(ఎం) నేతలు ఉద్యమ విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారు ఈ ఉద్య మానికి తమ సంపూర్ణ మద్దతును తెలియ జేస్తూ... న్యాయం కోసం విద్యార్థులు, యువత చేస్తున్న ఈ పోరాటంలో సీపీఐ(ఎం) వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) నేతలతో ఎస్ఎఫ్ఐ అఖిల భారత సంయుక్త కార్యదర్శి ఐషీ ఘోష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ మాట్లాడుతూ... సీజేపీ ఆందోళనను స్వాగతిస్తున్నామనీ, అలాగే ఆందోళన కొనసాగినంత వరకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. పరీక్షలకు సంబంధించిన అన్ని - సంక్షోభాలకూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యుడనీ, ఆయన ధర్మ మార్గంలో నడవడం లేదని తెలిపారు. ప్రజలు, సామాన్యుల మద్దతుతో ఈ ఆందోళన విజయవంతమవుతుందని చెప్పారు. ఆందోళనకారులకు స్వాగతం పలుకుతూ 'ఇక్కడ సమావేశమైన మనందరి భాష ఒక్కటే.. అదే ఆందోళన భాష' అని ఎంఎ బేబీ అన్నారున్యా

న్యాయబద్ధమైన డిమాండ్లతో ఆందోళన : బృందా కరత్

ఇది ఓట్లు, సీట్లు లేదా అధికారం కోసం చేస్తున్న ఆందోళన కాదని సీపీఐ(ఎం) సీనియర్ నేత బృందా కరత్ అన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లతో ఈ ఆందోళన జరుగుతోందని ఆమె తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ తర్వాత 20 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారనీ, అయినప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి అదే పదవిలో కొనసాగుతున్నారని విమర్శించారు. ఆందోళనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన సీపీఐ(ఎం) నేతలకు సీజేపీ నాయకులు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా ధన్యవాదాలు తెలిపారు. వాంగ్‌చుక్‌కు మద్దతుగా యువత, విద్యార్థులతో సహా వందలాది మంది దీక్షా శిబిరానికి చేరుకున్నారు. ప్రముఖ రైతు నాయకులు కూడా నిరసనలో పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐతో సహా వామపక్ష విద్యార్థి సంఘాల సహకారంతో సీజేపీ జంతర్ మంతర్ వద్ద ఈ ఆందోళనను నిర్వహిస్తోంది.

విద్యార్థుల మరణాలపై స్పందించడంతో కేంద్రం విఫలం : అభిజీత్ దీప్కే

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ ఇటీవల జరిగిన విద్యార్థుల మరణాలను ప్రస్తావిస్తూ బాధిత కుటుంబాల పట్ల కేంద్ర ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రదీప్ మేఘ్వాల్, ఆకాంక్ష చతుర్వేది, అమైరా కుమార్, కహాన్ పటేల్ అనే విద్యార్థుల కుటుంబాలు 'న్యాయం కోసం వేడుకునేలా' చేస్తున్నారని విమర్శించారు. ఆ పిల్లల మరణాల పట్ల విచారం వ్యక్తం చేయడానికి ఏ ప్రభుత్వ ప్రతినిధి కూడా వారిని సంప్రదించలేదని ఆయన ఆరోపించారు. "అధికారంలో ఉన్నవారు ఇంత ఉదాసీనంగా ఉండటమే కాకుండా, తమ పిల్లలను కోల్పోయిన కుటుంబాలను పరామర్శించాలనే అవసరాన్ని కూడా భావించనంత అహంకారంగా ఎలా ఉండగలరో నాకు నిజంగా అర్థం కావడం లేదు" అని అన్నారు. "మీరు వారి పిల్లలను తిరిగి తీసుకురాలేరు. కానీ కనీసం మీరు విచారం వ్యక్తం చేసి వారి కుటుంబాలకు క్షమాపణ చెప్పవచ్చు. అది అడగడానికి మరీ ఎక్కువ అవుతుందా?" అని ఆయన ప్రశ్నించారు. జూన్ 18న ఆత్మహత్య చేసుకున్న నీట్ అభ్యర్థి కహాన్ పటేల్ తండ్రి తన ఆందోళనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు తెలియజేయడానికి గుజరాత్ నుంచి జంతర్ మంతర్‌కు వచ్చారు. పటేల్ తండ్రి తన కుమారుడిని చిత్రీకరిస్తున్న తీరును ప్రశ్నిస్తూ, ఆయన ఎలాంటివాడో ప్రజలు నిజంగా అర్థం చేసుకోవాలని తమ కుటుంబం కోరుకుంటోందని అన్నారు.

??రెండో రోజుకు వాంగ్‌చుక్ దీక్ష?

సీజేపీ ఆందోళన పదో రోజూ కొనసాగగా, వాంగ్‌చుక్ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. లడఖ్‌లోని తీవ్రమైన సమస్యలకు మద్దతుగా ఈ దీక్షలో చేరాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "సీజేపీకి, లడఖ్‌కు మద్దతుగా నేను చేస్తున్న నిరాహార దీక్షకు ఇది రెండో రోజు. మీరు కూడా మాతో చేరవచ్చు. రోజంతా నిరాహార దీక్ష కోసం ఇక్కడికి రండి. ఒకవేళ రాలేకపోతే, విద్య, జవాబుదారీతనం, పర్యావరణ రంగాలలో సంస్కరణల డిమాండ్లకు మద్దతుగా రోజంతా నిరాహార దీక్ష చేపట్టి, మీ సంఘీభావాన్ని తెలియజేయండి. దేశాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు యావత్ భారతదేశం ఏకం కావాలి" అని ఆయన అన్నారు. వాంగ్‌చుక్ నిరాహార దీక్షకు మద్దతుగా ఆరుగురు విద్యార్థి నేతలు నిరాహార దీక్ష చేపట్టారు. జంతర్ మంతర్ ఆవరణలో చేపట్టిన ఈ దీక్ష?లో నేహా, డానిస్, మనీష్, దీపక్, హృషికేష్, ఆమీన్‌లు భాగమయ్యారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి: బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు, 125కు పైగా యునికార్న్‌లు ఆవిర్భవించాయని తెలిపారు. "నేటి యువత ఉద్యోగాలు సృష్టించే వారిగా మారుతున్నారు. వారి ఆవిష్కరణలు, సామర్థ్యాలు దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి" అని వివరించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, స్పష్టమైన లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై నితిన్ నబిన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర యువతకు ఉపాధి, అభివృద్ధి వంటి కీలక హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ యువతలో అపారమైన ప్రతిభ, నైపుణ్యం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిర్ణయాత్మక నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆయన బీహార్ అనుభవాన్ని పంచుకున్నారు. "2005లో బీహార్‌లో మా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటికే చాలాకాలంగా ఉన్న డీజీపీనే కొనసాగించారు. అయితే, నాయకత్వం మారడంతో అదే డీజీపీ ఒకటిన్నర సంవత్సరాల్లో బీహార్‌లో శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చారు. దీన్నిబట్టి సమర్థవంతమైన నాయకత్వం ఉంటే వ్యవస్థ ఎంతలా మారుతుందో అర్థం చేసుకోవచ్చు" అని ఉదహరించారు. సోషల్ మీడియా వాడకం పెరగడంతో ప్రజల్లో చైతన్యం పెరిగిందని, నాయకులు ఇచ్చిన హామీలను ప్రజలు గుర్తుంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సేవలు సులభతరం.. ఫిర్యాదులకు 'మనమిత్ర': సీఎం ఆదేశాలు

ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో నిత్యం సంబంధాలుండే శాఖల్లో సేవల సరళీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ముందుగా 11 రకాల కీలక సేవల్లో అనవసరమైన ప్రక్రియలను కుదించి, వాటిని సులభతరం చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను (పీజీఆర్ఎస్) మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేలా ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు, 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా ప్రత్యేక సేవలను ప్రారంభించాలని సూచించారు. కేవలం టెక్స్ట్ మెసేజ్‌లే కాకుండా, వాయిస్ మెసేజ్‌ల రూపంలో పంపే ఫిర్యాదులను కూడా స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయికి అధికారులు.. కనెక్టివిటీకి డెడ్‌లైన్

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా సెక్రటరీలు నెలకు 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్‌ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేస్తూ సర్క్యులర్ జారీ చేసినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థ ప్రాధాన్యతను నొక్కిచెప్పిన ముఖ్యమంత్రి, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,000 ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, రాబోయే మూడు నెలల్లో నెట్‌వర్క్ సంస్థలతో మాట్లాడి ఈ సమస్యను అధిగమించాలని డెడ్‌లైన్ విధించారు.

'నవచేతన'పై సమీక్ష.. ఆర్టీజీఎస్ పనితీరుకు ప్రశంసలు

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న 'నవచేతన' (ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్‌మెంట్ (స్క్రీనింగ్) కార్యక్రమంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను అంచనా వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలకు స్క్రీనింగ్ పూర్తి చేశామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు, ఇళ్లకు వెళ్లి కూడా ఈ స్క్రీనింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమీక్షకు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, ఇతర ప్రతినిధులతో కలిసి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ పనితీరును, పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీల వినియోగాన్ని ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ సీఐఐ ప్రతినిధులకు వివరించారు. సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను వీలైనంత త్వరగా ఏపీలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ వేదికపై విద్యార్థుల కలలు..

తాము భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నామో కొందరు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. మరికొందరు తమకు అండగా నిలుస్తున్న వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకొందరు తమ విద్యావ్యవస్థలో రావాల్సిన మార్పులపై స్పష్టమైన సూచనలు చేశారు. వీటన్నింటికీ వేదికైంది 'షైనింగ్ స్టార్స్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం. పది, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి సీఎస్ఆర్ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో ఎంతో ఉత్తేజభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాల్ బోర్డులు. కార్యక్రమానికి హాజరైన మంత్రి నారా లోకేశ్, వేదిక వద్దకు వెళ్లడానికి ముందు ఈ వాల్ బోర్డులను ఆసక్తిగా పరిశీలించారు. 'డ్రీమ్ వాల్', 'గ్రాటిట్యూడ్ వాల్', 'సజెషన్ వాల్' పేరిట ఏర్పాటు చేసిన ఈ గోడలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకున్నారు. ప్రతి విద్యార్థి అభిప్రాయాన్ని లోకేశ్ ఓపికగా చదివి, వారి ఆలోచనా విధానాన్ని తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలతో స్ఫూర్తి నింపిన విద్యార్థులు 'డ్రీమ్ వాల్'పై విద్యార్థులు తమ భవిష్యత్ ఆశయాలను ఆవిష్కరించారు. మన్యం జిల్లా ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎన్. మౌనిక, తాను డాక్టర్ కావాలనుకుంటున్నట్లు తెలిపారు. "వైద్యురాలినై సమాజానికి సేవ చేస్తాను. పేద ప్రజల కోసం ఆసుపత్రులు నిర్మించి, మన దేశం ఆరోగ్యంగా, సంపన్నంగా ఉండేందుకు కృషి చేస్తాను" అని తన మహోన్నత లక్ష్యాన్ని వివరించారు. కాకినాడ జిల్లా సంపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి. చిన్నారి, తాను చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ)గా దేశానికి సేవ చేస్తానని పేర్కొన్నారు. "పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా వారికి అవగాహన కల్పిస్తాను. ఆర్థిక నేరాలను కట్టడి చేయడమే నా జీవిత లక్ష్యం" అని తన మనోగతాన్ని పంచుకున్నారు. ఇదే విధంగా, కాకినాడ జిల్లాకు చెందిన ఎస్. శివరామకృష్ణ, తాను ఐఏఎస్ అధికారిగా, ఆ తర్వాత పాఠశాల విద్య కమిషనర్‌గా పనిచేసి విద్యా రంగంలో కీలక సంస్కరణలు తీసుకువస్తానని తన కలను డ్రీమ్ వాల్ ద్వారా పంచుకున్నారు. ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు మరోవైపు 'గ్రాటిట్యూడ్ వాల్' విద్యార్థుల కృతజ్ఞతా భావంతో నిండిపోయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్, అలాగే తమ ప్రతిభను గుర్తించి నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ కార్యక్రమం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు కేజీబీవీ విద్యార్థిని కె. జయశ్రీ, శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎస్. దేవీప్రియ ఈ గోడపై ప్రభుత్వానికి, మంత్రి లోకేశ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యావ్యవస్థపై స్పష్టమైన సూచనలు'సజెషన్ వాల్' ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టారు. బాలికలకు ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్)పై అవగాహన కల్పించాలని, పాఠశాల స్థాయిలో ఐఐటీ సిలబస్‌ను జోడించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బేసిక్స్ నేర్పించాలని కోనసీమ జిల్లాకు చెందిన జీహెచ్ఎస్ దుర్గ సూచించారు.

## సాయికృష్ణ కేసులో కీలక పరిణామం...

సృష్టించిన సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, జంగం నాని సోమవారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న వీరిద్దరూ ఇవాళ అనూహ్యంగా ప్రత్యక్షమయ్యారు. వారు కృష్ణలంక పీఎస్ లో హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్నారు. వివరాల్లోకి వెళితే, విజయవాడ సౌత్ జోన్ ఏసీపీ కార్యాలయానికి అశోక్, జంగం నాని ఓ ఆటోలో వచ్చారు. అనంతరం నేరుగా అధికారుల ఎదుట లొంగిపోయారు. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజును సిట్ అధికారులు అరెస్ట్ చేయగానే... నాని, అశోక్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సాయికృష్ణ మృతి ఘటనలో వీరిపై కేసులు నమోదు కాగా, అప్పటి నుంచి పోలీసులు వీరి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఈ కేసులోని ఇతర అంశాలపై దర్యాప్తును ముమ్మరం చేశారు. వారిద్దరూ ఈ కేసులో సీఐ నాగరాజుకు సహకరించినట్లు సిట్ గుర్తించింది. ơ

## ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి.. పెబ్బేరు వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా

తెలంగాణలోని వనపర్తి జిల్లాలో నేడు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పెబ్బేరు సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో దాదాపు 10 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఏపీలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం నుండి వనపర్తికి బస్సు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సు స్పీడ్‌గా వెళుతున్న సమయంలో.. అకస్మాత్తుగా ముందు వెళ్తున్న ఒక ద్విచక్రవాహనం అడ్డం వచ్చింది. ఆ బైక్‌ను తప్పించేందుకు బస్సు డ్రైవర్ స్టీరింగ్‌ను ఒక్కసారిగా తిప్పడంతో బస్సు కంట్రోల్ తప్పి హైవే పక్కనే బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న స్థానికులు బస్సు అద్దాలు పగులగొట్టి ప్రయాణికులను బయటకు లాగారు. గాయపడిన ఆ 10 మంది క్షతగాత్రులను చికిత్స కోసం పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి... వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత

సినీనటుడు ప్రకాశ్ రాజ్‌కు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించడానికి ఏడేళ్ల సుదీర్ఘ సమయం పట్టిందని ఈసీని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే చాలా మంది ఓటర్లకు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓట్లు ఉన్నాయని, ఈ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ జరుగుతున్నందున.. రాష్ట్రాల మధ్య ఉన్న ఓటర్ డేటాను లోతుగా పరిశీలన చేయాలని కవిత సూచించారు. ఒక పౌరుడికి దేశంలో ఎక్కడైనా ఒకే ఒక్క చోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని అన్నారు. డూప్లికేట్ ఓట్ల స్కామ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క

తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

## జగన్ పాలనలో రాయలసీమలో రక్తపుటేరులు పారాయి: బీసీ జనార్దన్

డెవలప్‌మెంట్‌కు ఎప్పుడూ చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని, కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కని వైసీపీ నేతలు ఈరోజు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వంపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ కార్యాచరణ వల్ల ఎన్నో కొత్త పరిశ్రమలు రాయలసీమకు క్యూ కడుతున్నాయని మంత్రి వెల్లడించారు. కేవలం పరిశ్రమలు మాత్రమే కాకుండా... సీమ ప్రాంతాన్ని ఒక మెగా 'హార్టికల్చర్ హబ్' (ఉద్యానవన హబ్) గా మారుస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయలసీమ ప్రజలే ఆ 'గొడ్డలి పార్టీ'కి బుద్ధి చెప్పబోతున్నారని, వారికి కనీసం డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు.

## వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

- రెండు భుజాలకు గాయాలతో బాధపడుతున్న పవన్
- కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో చేరనున్న డిప్యూటీ సీఎం
- ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ముంబై పయనం



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం ముంబైకి వెళ్లారు. కొంతకాలంగా ఆయనను ఇబ్బంది పెడుతున్న భుజం గాయానికి సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది. తాను వరుసగా సినిమాలు చేసిన సమయంలో తగిలిన గాయాలు ఇప్పుడు బాధిస్తున్నాయని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇటీవల ఆయనకు సైనస్ శస్త్రచికిత్స కూడా జరిగింది.

# నంద్యాలలో ఘనంగా ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి గృహ ప్రవేశం.

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సమీపంలో గల పార్క్ వద్ద ప్రముఖ న్యాయవాది మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి గారు నూతనంగా నిర్మించుకున్న గృహంలోకి సోమవారం శాస్త్రోక్తంగా గృహప్రవేశం చేశారు. ఈ శుభకార్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి ప్రవేశించిన తులసిరెడ్డి దంపతులకు మంత్రి ఫరూక్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కొత్త గృహం వారికి సుఖసంతోషాలను, సిరిసంపదలను ప్రసాదించాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, న్యాయవాదులు, మార్క్ ఫెడ్ ప్రతినిధులు, సన్నిహితులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని తులసిరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకుడు,రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఆహ్వానం నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆలాగే ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న తులసిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా, పూలబుకే తో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో జీవించాలి అని రాబోయే రోజుల్లో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలి అని ఆ దేవుడిని మనసారా కోరుకుంటూ మరి ఒక్కసారి తులసి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ. పై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి.

భారతదేశంలోని స్వచ్ఛంద (చీ+ూ) సంస్థలకు విదేశీ నుంచి వచ్చే సహాయములను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన విషయం అందరికీ విధితమే దీనికి సంబంధించిన (ఖీజ=ూ )ను ఇటీవల పునర్ధించారు. అవకాశం కల్పించినప్పటికీ కొన్ని కఠినమైన ఆంక్షలు విధించారు. దీనివల్ల స్వచ్ఛంద సంస్థల కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
విదేశాల నుంచి సహాయం రావడం కష్టతరమైనది. కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని. గతంలో ఎలా ఉన్నదో యధా విధంగా ఉండేటట్లుగా చూడాలని. ఈరోజు కడప కలెక్టరేట్ లోని ప్రజా వేదిక గ్రీవెన్స్ ల్లో డిఆర్ఓ గారికి ఒక వినతి పత్రమును అందించడం జరిగింది. సంబంధిత అధికారులు ఈ విషయంపై కేంద్రానికి రిపోర్ట్ వ్రాసి పంపుతామన్నారు. క్రిస్టియన్ మినిస్ట్రీస్, క్రిస్టియన్ బైబిల్ కాలేజీలకు. ప్రవేట్ కాలేజీలకు, సొసైటీలకు. ట్రస్టులకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థలు, అలాగే ఎడ్యుకేషనల్ సొసైటీ లు అలాగే సోషల్ వర్క్ సంబంధించిన స్వచ్ఛంద సంస్థలు,అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్వచ్ఛంద సంస్థలకి విదేశాల నుండి వచ్చే సహాయం (ప్రాజెక్ట్ ఫండ్స్ ) నేడు వచ్చే పరిస్థితి లేదు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నంతకాలము విదేశీ సహాయాలు రావడం అసాధ్యంగా ఉన్నందువల్ల ఈ విషయంపై కడప క్రైస్తవ పాస్టర్లు స్పందించి ఈరోజు కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ అమర్నాథ్. జేస్తాది భాస్కర్, సంగటి పుల్లయ్య



# మున్సిపల్ కమిషనర్‌కు 'శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్' కాలనీ సమస్యలపై వినతి

- రెండు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు: కమిషనర్ హామీ
- కాలనీ కమిటీ ప్రతినిధి నాగేంద్రుడు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు మండలం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలోని "శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్" కాలనీలో నెలకొన్న పలు దీర్ఘకాలిక, ప్రాథమిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ కాలనీ కమిటీ సభ్యులు, ప్రతినిధి నాగేంద్రుడు ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ గారికి కాలనీవాసులు అత్యవసర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న నరకయాతనను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

కాలనీవాసుల ప్రధాన సమస్యలు ఇవే.. ఇంటి నెంబర్లు, పన్నుల అసెస్మెంట్: కాలనీ ఏర్పడి చాలా కాలమైనా ఇప్పటికీ అధికారికంగా ఇంటి నెంబర్లు కేటాయించలేదు. దీనివల్ల కాలనీవాసులకు ఎటువంటి అడ్రస్ ప్రూఫ్ (చిరునామా ఆధారం) లేక ప్రభుత్వ, వ్యక్తిగత పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తక్షణమే సర్వే నిర్వహించి హౌస్ టాక్స్ అసెస్మెంట్ చేపట్టాలని కోరారు. పార్కు స్థలం కబ్జా నిరోధం - అభివృద్ధి: కాలనీలోని ప్రభుత్వ పార్కు స్థలాన్ని కొంతమంది స్వార్థపరులు అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఆ స్థలాన్ని సంరక్షించి, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో పాటు కాలనీ పచ్చదనం కోసం 500 మొక్కలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నల్లమట్టి రోడ్లతో నరకప్రాయం: వర్షాకాలం ప్రారంభం కావడంతో నల్లమట్టి రోడ్లన్నీ బురదమయంగా మారాయి. కనీసం ఆటో కూడా రాలేని పరిస్థితి నెలకొనడంతో చిన్నపిల్లలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన అంతర్గత రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.
చీకటి సామ్రాజ్యం - వీధి కుక్కల బెడద: వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో పాములు, తేళ్ల భయంతో ప్రజలు అల్లాడుతున్నారు. మరోవైపు గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు పిల్లలపై, కాలనీవాసులపై దాడులకు తెగబడుతుండటంతో రక్షణ కల్పించాలని వేడుకున్నారు. కమిషనర్ సానుకూల స్పందన.. రెండు రోజుల్లో పనులు ప్రారంభం!
కాలనీవాసుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ గారు ఎంతో సానుకూలంగా స్పందించారు. సమస్యల తీవ్రతను అర్థం చేసుకుని, రెండు రోజుల్లోనే కాలనీలో పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని గట్టి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ ప్రతినిధి నాగేంద్రుడితో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసులు, కమిటీ సభ్యులు పాల్గొని కమిషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి: కమ్మరి పార్వతమ్మ

- కల్లూరు మండలంలో 'పల్స్ పోలియో' కార్యక్రమం - పోలియో చుక్కలు వేసిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ఐదేళ్ల లోపు పిల్లల తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీలోని 108వ సచివాలయం, ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల, అలాగే బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "పల్స్ పోలియో – జీవితానికి రెండు చుక్కలు" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజమే లక్ష్యం..

ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ గారు మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తుకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ఐదేళ్ల లోపు పిల్లల తల్లులు, తండ్రులు ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, ఆరోగ్యవంతమైన 'పోలియో రహిత సమాజాన్ని' స్థాపించడంలో భాగస్వాములు కావాలని కోరారు. హాజరైన ప్రముఖులు ఈ మహత్తర కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర గారు, స్థానిక సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది మరియు కాలనీవాసులు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండ సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

పాణ్యం నియోజకవర్గ లబ్ధిదారులకు రూ. 17.98 లక్షల చెక్కుల పంపిణీ





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కొండంత అండగా నిలుస్తుందని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రూ. 17,98,047/- (పదిహేడు లక్షల తొంభై ఎనిమిది వేల నలభై ఏడు రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. లబ్ధిదారుల వివరాలు: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలను ఈ క్రింది విధంగా ప్రకటించారు.

। క్రమ సంఖ్య । లబ్ధిదారుని పేరు । మంజూరైన మొత్తం (రూపాయల్లో) । ।---।---।--- । । 1 । వెంకటేశ్వర్లు (మరణించారు) । రూ. 8,00,000/- । । 2 । కే. భూపాల్ ఆచారి । రూ. 6,36,340/- । । 3 । సులోచనమ్మ (మరణించారు)। రూ. 3,61,707/- । । లిమొత్తంలి । లిముగ్గురు లబ్ధిదారులులి । లిరూ. 17,98,047/-లి ।

కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసారాన్ని పరిరక్షించాలి: అసోసియేట్ డీన్



మహానంది, పల్లె వెలుగు భూసార పరిరక్షణ అనేది భవిష్యత్‌లోను చాలా కీలక అంశమని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సీహెచ్ శ్యామ్ రాజ్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మహానందిలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అసోసియేట్ డీన్ శ్యామ్ రాజ్ నాయక్ మాట్లాడుతూ.. సమతుల్య ఎరువుల వాడకంతోనే నేల సారవంతాన్ని కాపాడుకోగలమన్నారు.పర్యావరణ అనుకూలమైన వ్యవసాయ పద్ధతులను పాటించడంతో భూ ఆరోగ్యాన్ని మెరుగు పరిచి, దీర్ఘకాలికంగా మేలు కలిగేలా చూసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.ప్రకృతి ఆధారిత వ్యవసాయం ఆర్థికాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ వీరయ్య, శ్రీనివాసరెడ్డి, మాధవి, జ్యోత్స్న,చంద్రశేఖర్, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**● అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో 'విద్యా జ్యోతి' కార్యక్రమం ● 60 మంది విద్యార్థులకు పలకలు, నోటుపుస్తకాలు, స్టేషనరీ పంపిణీ**





ఖాజీపేట, జూన్ 29 (నంది పత్రిక):లిలి కడప జిల్లా జమ్మలమడుగు పట్టణానికి చెందిన అగ్నిమాపక శాఖ ఉద్యోగి లిలిమాడెం గురు శంకర్ రెడ్డిలిలి ఆర్థిక సహకారంతో, మైదుకూరు మండలం లిలిదయాన్ ఖాన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోలిలి చదువుతున్న 60 మంది విద్యార్థులకు లిలిఅమ్మ సేవా సమితిలిలి ఆధ్వర్యంలో లిలి'విద్యా జ్యోతి' పథకంలిలి కింద విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పలకలు, బలపాలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్పనర్లు తదితర విద్యా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న లిలిరాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (రాఖ) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్యలిలి మాట్లాడుతూ, లిలిచదువుకు మించిన ఆస్తి మరొకటి లేదనిలిలి అన్నారు. మంచి విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు తొలగి, సమాజంలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. దాతల సహకారంతో అందించిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, లిలిసమరసత సేవా ఫౌండేషన్ మైదుకూరు మున్సిపాలిటీ కన్వీనర్ మండ్లి వీరారెడ్డిలిలి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదల, విలువలతో కూడిన విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లిలిఏ.వి. సుజాతలిలి, ఉపాధ్యాయురాలు లిలిసుధా పరిమళలిలి, సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ లిలిదేవిశెట్టి సుబ్రహ్మణ్యంలిలి, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు లిలిఇమ్మడిశెట్టి సతీష్ బాబులిలి, లిలివాగ్దాదం శివశంకర్‌లిలి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గ్రీవెన్స్ లో " డి ఆర్ ఓ కు విద్యుత్ ఉద్యోగుల వినతి

**విద్యుత్ ఉద్యోగులు ఉద్యమానానికి సిద్దం కావాలి. పి సుదర్శన్ రెడ్డి**
**విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంనకూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...**



విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు, రాష్ట్ర కమిటీ దశల వారీ ఆందోళనలో భాగంగా ఈరోజు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మరియు సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, సుబ్బి రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో డి ఆర్ ఓ కువినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా కరువు భత్యం బకాయిలు, 2024 వేతన సవరణ, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ను రెగులర్ చేయాలనీ, అలాగే అన్ని స్థాయిలలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, సుదీర్ఘ కాలంగా పెండిగ్ లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని వారు కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే, ప్రకటించిన ఆందోళనా కార్యక్రమాలు యధాతధంగా కొనసాగిస్తామని, ముఖ్యంగా చలో తిరుపతి లో బాగంగా ధర్నా కార్యక్రమం ఈ నెల 15 వ తేదిన ఎస్పీ డిసిల్ కార్పోరేట్ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్నామని, అలాగే ఆగస్టులో చలో విజయవాడ ఆందోళన కార్యక్రమము నకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా వున్నారని, యాజమాన్యం మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కోమ్ అధ్యక్షుడు ఎన్. శివ శంకర్ , జిల్లా అధ్యక్షుడు నాగ సుబ్బయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్, డివిజన్ నాయకులు, లెనిన్ బాబు, గోపీనాథ్ చార్యులు, కాంట్రాక్టు ఉద్యోగుల నాయకులు, శ్రీనివాసులు, జయచంద్ర రెడ్డి, నూర్ భాషా , మల్లికార్జున, గంగయ్య, జయచంద్రారెడ్డి ,రాజశేఖర్ తదితర నాయకులు , ఉద్యోగులూ పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో కుప్పకూలిన వైద్య వ్యవస్థ.. సులోచన మృతిపై తూతూమంత్రంగా విచారణ! కామనురు శ్రీనివాసులు రెడ్డి .సిపిఎం

ఆసుపత్రిలో ?ప్రభుత్వ పర్యవేక్షణ లోపంతోనే అమాయకుల ప్రాణాలు బలి!



ఈరోజు కడప జిల్లా కమలాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల జరిగిన ?ఏకపక్షంగా విచారణ పూర్తి చేసిన అధికారులు.. బాధితుల వివరణ తీసుకోకుండానే నివేదిక

?డ్యూటీ డాక్టర్ గైర్హాజరీపై చర్యలు తీసుకోరా? ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే!

?రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస పర్యవేక్షణ కరువైందని, వైద్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కామనురు శ్రీనివాసులు రెడ్డి .

ప్రకటనలో డిమాండ్ చేశారు డ్యూటీ డాక్టర్. విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై, వైద్యులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా అది కాస్తా ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దారితీసిందని, ఇది ముమ్మాటికీ కూటమి ప్రభుత్వ పరిపాలనా వైఫల్యమేనని నిలదీస్తున్నారు.

?బాధితుల వివరణ లేకుండానే ఏకపక్ష విచారణ?

?ఇటీవల జరిగిన సులోచన మృతి ఘటనపై అధికారులు జరుపుతున్న విచారణ తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. బాధితులకు న్యాయం చేయాల్సిన విచారణాధికారి, కేవలం ఒకే పక్షానికి కొమ్ముకాస్తూ తూతూమంత్రంగా విచారణ ముగించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. కనీసం బాధితుల వివరణ గానీ, వారి వాదన గానీ తీసుకోకుండానే విచారణ పూర్తయిందని ఉన్నతాధికారులకు నివేదించడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

?డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యంపై నిలదీత.. నిబంధనలు వర్తించవా?

?ఘటన జరిగిన సమయంలో డ్యూటీ డాక్టర్ పవన్ కుమార్ ఆసుపత్రిలో లేరనే విషయాన్ని అధికారులు అంగీకరిస్తూనే, ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకునే అధికారం తమకు లేదంటూ చేతులెత్తేయడం గమనార్హం. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్, కనీస అనుమతి లేకుండా తన విధులను వదిలేసి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మైదుకూరులోని తన స్వగృహానికి ఎలా వెళ్తారనే ప్రాథమిక ప్రశ్నను కూడా విచారణాధికారి విస్మరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా డ్యూటీ డాక్టర్ తన విధులను వదిలి వెళ్లరాదనే నిబంధనలు సదరు వైద్యుడికి వర్తించవా అని బాధితులు మండిపడుతున్నారు.

?తప్పు కప్పిపుచ్చుకునే ప్రయత్నం.. ప్రజాగ్రహం తప్పదు!

?మరోవైపు, బాధితురాలిని ఆసుపత్రి లోపలికి తీసుకువచ్చి ఉంటే సిబ్బంది ఆక్సిజన్ పెట్టి కాపాడే ప్రయత్నం చేసేవారంటూ విచారణాధికారి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, అప్పటికే వాహనంలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌తో తీసుకువచ్చిన విషయాన్ని కూడా దాటవేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిలోనే ప్రాణం పోయిందంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వం స్పందించి, ఈ ఏకపక్ష విచారణను పక్కనబెట్టి సమగ్ర విచారణ జరిపించాలని, బాధితులకు న్యాయం చేయకపోతే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు.

# కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓను కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఈరోజు కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ గారిని కలిసి పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి గారు, మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి. అంజాద్ బాషా గారు, మాజీ ఎమ్మెల్యే మైదుకూరు శ్రీ శెట్టిపల్లి రఘురామిరెడ్డి గారు, సీఈసీ సభ్యులు కే. సురేష్ బాబు గారు చర్చించారు. ఎస్ఆర్ఏకు సంబంధించిన గడువును పొడిగించాలని డిఆర్ఓ గారిని కోరారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న సమస్యలపై కూడా వివరంగా చర్చించారు. ముఖ్యంగా మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా గారి ఓటు 2002 ఓటర్ లిస్టులో గల్లంతైన అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే చాపాడు మండలంలో పెద్ద సంఖ్యలో ఓట్లు గల్లంతయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మల్లికార్జున నాయకులు కేసీఆర్ సుధాకర్ రెడ్డి నిరంజన్ రెడ్డి ఫయాజ్ బన్న తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సకాల కాలంలో ఎరువులను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామంలో రైతు



భరోసా కేంద్రశీ వద్ద రైతులకు యూరియా బస్తాలను గవర్నమెంట్ రేటుకు రైతులకు సకాలంలో ఎరువులు అందిస్తుంది, రైతులకు సరిపడే ఎరువులను ముఖ్యంగా యూరియా ప్రభుత్వం నుంచి నేరుగా రైతులకి ఇవ్వడం రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ గ్రామానికి దాదాపు 1200 బస్తాలు అందుబాటులో ఉన్నాయి. అంతే కాదు మరి కొన్ని బస్తాలు వస్తున్నాయని అగ్రికల్చర్ అసిస్టెంట్ అయ్యన్న అన్నారు. చైర్మన్ రైతు దగ్గర వెళ్లి రైతులను ఎరువుల గురించి అడిగి తెలుసుకున్నారు అక్కడున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగితే రైతులు ప్రస్తుతానికి అన్నదాత సుఖీభవ 7000 రూపాయలు అకౌంట్లో పడినాయి ఇప్పుడు యూరియా బస్తాలు కూడా ఈ ఒక్కసారి కి సరిపోతాయి ఇంకొకసారి వేయడానికి ఇలాగే సహకరిస్తే రైతులు ఏ ఇబ్బంది లేకుండా పంట పండించగలము అని చెప్పగా రైతులకు సమయానికి తగ్గట్టు ఎరువులను తెప్పించి రైతులకు అందజేస్తామని రైతులకు నమ్మకం కలిగించారు రైతులు సంతోషంగా ఉంటేనే దేశంలో అన్ని పనులు సక్రమంగా జరుగుతాయాని హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలి

**పీజీఆర్ఎస్ అర్జీలలో రీ-ఓపెన్, ఇంప్రాపర్ కేసులను పూర్తిగా తగ్గించాలి**
**అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారంలో వారు సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) వెంకట నారాయణమ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (ప్ర+=వా) కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ యంత్రాంగం యొక్క అత్యంత ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు. నిర్ణీత సేవా ప్రమాణాల (ఎస్ఎల్ఏ) గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని, ముఖ్యంగా రీ-ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ (అసంతృప్తికర పరిష్కారం) కేసులను పూర్తిగా తగ్గించాలని ఆదేశించారు.


జాప్యం వద్దు.. ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా ఉండాలి:సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా, ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్జీదారులకు అందించే ఎండార్స్‌మెంట్‌లు (లిఖితపూర్వక సమాధానాలు) స్పష్టంగా, పూర్తి వివరాలతో, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న వినతులన్నింటినీ అత్యవసరంగా పరిష్కరించాలని, ఇకపై ఎలాంటి అర్జీలు కూడా గడువు దాటి (బియాండ్ ఎస్ఎల్ఏ) వెళ్లకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ ప్రసాద్ రెడ్డి, అనురాధ, డి.ఆర్.డి.ఏ పీడీ రమణా రెడ్డితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నయన్ మోటోకార్ప్ యమహా షోరూమ్‌ను ప్రారంభించిన

**ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి**

కడప జూన్.30 కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సమీపంలో నయన్ మోటోకార్ప్ యమహా షోరూమ్ అధినేతలు కె. నాగార్జున రెడ్డి, కె. నాగప్రవీన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లు నూతనంగా నిర్మించిన నయన్ మోటో కార్ యమహా షోరూంను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్‌ను పరిశీలించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంస్థ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, షోరూం సిబ్బంది, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 26వ వార్డులో ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా వెరిఫికేషన్ కార్యక్రమం.





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు పట్టణంలో వెంకన్నపేట, నారాయణగుంత ప్రాంతంలో ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్‌ను పరిశీలించిన యువ నాయకులు సిద్ధార్థ నాయుడు ఆదోని పట్టణంలోని 26వ వార్డు వెంకన్నపేట, నారాయణగుంత ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు సూచనల మేరకు, ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల ప్రకారం యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు, ఆదోని పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ అధికారులతో మాట్లాడి, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది, ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో జరుగుతోందా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అవుతున్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి ఇంటిని సందర్శించి నిబంధనల ప్రకారం పారదర్శకంగా వెరిఫికేషన్ నిర్వహించాలని బి ఎల్ ఓ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా వెరిఫికేషన్ సమయంలో అధికారులకు పూర్తి సహకారం అందించి, అవసరమైన పత్రాలు సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మల్లికార్జున, శివ, రవి, సిద్ధ, శాంతమూర్తి, తిరుమల, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.






ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణంలో ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, యువ నాయకులు సిద్ధార్థ నాయుడు, ఆదోని పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో మర్యాద పూర్వకంగా కలిసి ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో కొనసాగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వేగవంతంగా వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని

## గడువులోగా 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తి చేయాలి

**- డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**- కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువు జూలై 14 కంటే ముందుగానే పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం రోజా వీధి, ప్రకాష్‌నగర్ ప్రాంతాలకు చెందిన 2, 3, 4, 5, 6, 7 పోలింగ్ కేంద్రాల ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను రోజా స్ట్రీట్‌లోని 123వ సచివాలయంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) డిజిటలైజేషన్‌ను పక్కాగా నిర్వహిస్తూ, ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్లు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, 2002 సంవత్సరంలో ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మ, జేజినాన్నలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో నమోదై ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

# నంద్యాల వైద్యుల సేవలు ప్రశంసనీయం: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**● నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం. ● వైద్య రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. ● వైద్య వృత్తి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన డాక్టర్ రవి కృష్ణ. ● వైద్యుల దినోత్సవ పురస్కారాల ప్రదానం. ● వైద్యుల దినోత్సవ క్రీడా సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా,గౌరవ అతిథిగా ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బి. సి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ తారకేశ్వర రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ సునీత,నీట్ పి.జి. పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించిన డాక్టర్ నెరవాటి జగన్ లకు ఎంపీ అందజేసి అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యులు రోగి ప్రాణాలు కాపాడడానికి శాయ శక్తుల ప్రయత్నం చేస్తారని, వైద్యో నారాయణో హరి గా భారత సంస్కృతిలో చెప్పారన్నారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఐఎంఏ భవన నిర్మాణానికి వైద్యురాలిగా సహకారం అందజేస్తామన్నారు. రాష్ట్ర వైద్యుల రక్షణ చట్టం సవరించడం, కేంద్ర వైద్యుల రక్షణ చట్టం కోసం, ఏక గవాక్ష విధానంలో ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సరళీకృతం చేయడానికి, వైద్యులు, వైద్య సిబ్బందిపై కేసులు నమోదు చేసే సమయంలో పాటించవలసిన నిర్దిష్ట నిబంధనావళి రూపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ దేశంలో 1928లో ప్రారంభించబడిందని ఇప్పుడు 35 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 1750 బ్రాంచీలలో నాలుగు లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వృత్తి స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అని అన్నారు. దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 బ్రాంచ్ లలో ఇరవై మూడు వేల మంది ఐఎంఏ సభ్యులు అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



ఎంపీ డాక్టర్ పై రెడ్డి శబరిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించి అభినందించారు.

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు,వైద్యుల కుటుంబ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడా, సంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ మధుసూదన రావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల శాఖ మహిళా విభాగ నాయకులు డాక్టర్ నర్మద ,డాక్టర్ నాగమణి, డాక్టర్ హరిత ,డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, డాక్టర్ ఆరిఫా బాను అధిక సంఖ్యలో వైద్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# నంద్యాల ఆర్ఏఆర్ఎస్ కేంద్రంలో ఘనంగా 'ఏరువాక పౌర్ణమి' వేడుకలు.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఆర్ఏఆర్ఎస్)లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ఏరువాక పౌర్ణమి' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , పాణ్యం ఎమ్మెల్యే మరియు టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథులు భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో ఎద్దులతో నాగలి దున్ని సాగు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు విత్తనాల కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఈ ఖరీఫ్ సీజన్ రైతులకు సిరిసంపదలను అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వపరంగా రైతులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ, సాగులో మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ ఖరీఫ్ సాగు రైతులకు విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కళ్యాణ్, సతీష్, లాయర్ బాబు మరియు వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ లేబర్ కాలనీ రోడ్డు కష్టాలకు అతిత్వరలో పరిస్కారం.

**మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ..**





ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఆర్ ఆర్ లేబర్ కాలనీకి సరైన రోడ్డు వసతి అలాగే రోడ్డు పక్కనే ఉన్న ఆవుదూడ వంకకు ప్రహరిగోడ లేకపోవడం వలన తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని లలితమ్మ వివరించారు. అలాగే అదే రోడ్డులో ప్రతిరోజూ వందలాది మంది స్కూల్ విద్యార్థులు లేబర్ కాలనీ హైస్కూల్ వెళుతుంటారని, ప్రతినెల రేషన్ బియ్యాన్ని మార్కెట్ యార్డు గోడౌనుకు తరలించడానికి వందలాది లారీలు అదే రోడ్డులో తిరుగుతాయని, లారీలు వచ్చినప్పుడు స్కూల్ పిల్లలు అదుపుతప్పి వంకలో పడిపోవడం కూడా ఈమధ్య కాలములో ఎక్కువగా జరుగుతున్నాయని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గతవారములో ఒక లారీ కూడా అదుపుతప్పి వంకలో పడిపోవడం జరిగిందని లలితమ్మ వివరించారు. వారమురోజుల నుండి సిపిఐ పార్టీ నాయకులు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ధర్నాలు కూడా చేస్తున్నారని, 23లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్టు అధికారులు చెబుతున్నారు కానీ లేబర్ కాలనీ ప్రజలకు వివరించకపోవడం విచారకరమైన విషయమని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేయడమే కాకుండా ఈ విషయాలను అన్నింటినీ వివరిస్తూ ఈరోజు లలితమ్మ వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఎంఈ సత్యనారాయణ,డిఈ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఆవుదూడ వంక సిల్ట్ తీసే సందర్భములో ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి పర్యటించినప్పుడు ఆవు దూడ వంక ప్రహారిగోడ మరియు లేబర్ కాలనీలోకి వెళ్ళే అప్రోచ్ రోడ్డు నిర్మించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అయిన అప్పటి అధికారులు కొంత ఆలస్యం చేస్తుండడాన్ని గమనించి 23వ వార్డు కాలనీ ప్రజలతో కలిసి జనవరి 8వ తేదీన వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని, ఇవన్నీ చేయడంవల్లనే స్పందించిన అధికారులు లేబర్ కాలనీ అప్రోచ్ రోడ్డు మరియు ఆవుదూడ వంక ప్రహారిగోడ నిర్మాణానికి ఎప్రిల్ 6వ తేదీన ప్రపోజల్స్ పంపించడం జరిగిందని ,మే 4వ తేదీన ప్రభుత్వం నుండి అనుమతి రావడం జరిగిందని జూన్ 26వ తేదీన టెండర్ పిలవడం కూడా అయిందని జూలై 3వ తేదీన టెండర్లు ఓపెన్ చేసి, పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎంఈ సత్యనారాయణ,డిఈ రాజశేఖరరెడ్డి వివరణ ఇచ్చారని మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ వివరించారు. ఏది ఏమైనా సరే ప్రమాదాలు జరగక ముందే అధికారులకు సూచనచేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి లలితమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

అంతేకాకుండ ప్రమాదము జరిగిన తరువాత మళ్ళీ మళ్ళీ ప్రమాదాలు జరగకుండా ప్రజలను చైతన్యవంతులను చేసిన సిపిఐ పార్టీ వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, నకులరాజు, సుబ్రహ్మణ్యం, చిరంజీవి, చరణ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం.

**● టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ బలోపేతంపై సమీక్ష సమావేశం. ● తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసే ఆది కృష్ణమ్మ.**









ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షతన పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం మరియు జిల్లాకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలతో నిరంతర సమన్వయం కొనసాగించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి అంశాలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే జిల్లాలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, రానున్న పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల పాత్ర, పార్టీ విస్తరణకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా చాటాలని గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఆదోని టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మరియు జిల్లా పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరావతిలో అవినీతి జరగకపోతే భుజాలు ఎందుకు తడుముకుంటున్నారు?

కడప నంది పత్రిక ప్రతినిధి రాజధాని ముసుగులో



అమరావతిలో జరుగుతున్న ఆర్థిక దోపిడీని పరిశీలించి, రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు ఎదుర్కొన్న సమస్యల పైన అధ్యయనం చేయడానికి స్థానిక రైతుల ఆహ్వానం మేరకు వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన దాడి చేసి చేసి, కేసులు పెట్టడంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. తవ్వా వెంకటయ్య తీవ్రంగా స్పందించారు. సలు అమరావతిలో జరుగుతున్నది రాజధాని నిర్మాణమా? వ్యాపారమా? అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అమరావతిలో అవినీతి జరగకపోతే గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజధానిలో జరుగుతున్న అవినీతిని పరిశీలించడానికి వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను చూసి బెంబేలెత్తి వారి పైన దాడి చేయించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతానికి చెందిన రైతులు ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, నేలపాడు వంటి గ్రామాలకు చెందిన కొందరు రైతులు 2026, జూన్ 2వ తేదీ నాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి తాము ఎదుర్కొన్న సమస్యలు వివరించారని

కూటమి ప్రభుత్వం చేపడుతున్న రెండో విడత భూసేకరణ వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను, తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేమనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డికి రైతులు వివరించారని. ఈ భేటీ అనంతరం అమరావతి రైతుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక ఎనిమిది మంది సభ్యుల " సి ఆర్ డి ఏ రైతు పరిరక్షణ కమిటీ"ని, అలాగే కోర్టుల్లో పోరాడేందుకు ఒక ప్రత్యేక లీగల్ సెల్‌ను కూడా ఏర్పాటు చేశారన్నారు.

అందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజధాని ప్రాంతానికి వెళ్లారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమ పథకాలను, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కేవలం రాజధాని నిర్మాణపు ముసుగులో ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, ఆర్థిక దోపిడీలు, ఎక్కడ బట్టలు అవుతాయో అనే భయంతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాజధాని పరిసర ప్రాంతాల్లోకి రానీయకుండా తమ మనుషుల చేత దాడి చేయిస్తున్నారన్నారు.

అంతిమంగా అమరావతి ప్రజల రాజధానా? లేక ఒక గేటెడ్ కమ్యూనిటీ సెంటరా? ప్రభుత్వమే తేల్చి చెప్పాలన్నారు.

2029 నాటికి అమరావతి అవినీతి పెనుభూతమై చుట్టుకుని ఈ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో సహా పెకలించి వేస్తుందని తవ్వా వెంకటయ్య జోష్యం చెప్పారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట,

నందవరం పల్లె వెలుగు జూన్ 29 రైతు



సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలోఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రం నందు తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి టిడిపి గ్రామ అధ్యక్షులు ఎం ఎర్రన్న,గ్రామ టీడీపి నాయకులు,అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరి లతో కలిసి రైతులకు యూరియా సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఎరువుల కొరత,అధిక ధరల సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని,ప్రస్తుతం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ఎరువుల సరఫరాను పటిష్టంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి మూలమని భావించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,సాగునీటి సదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని నాయకులు సూచించారు. రైతులు యూరియాను తగిన మోతాదులో వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి ఎం ప్రభుదాసు,టిడిపి నాయకులు జగన్నాథరెడ్డి,గంగవరం డబ్ల్యూయుఎ ప్రెసిడెంట్ బోయ ఎర్రం నాయుడు,నాయకులు చిన్న దావీదు,ఏసేపు,సురేష్,జి దుబ్బన్న, ఆంధ్రయ్య,బోయ ఉరుకుందు,బోయ బుడ్డ రంగన్న,గొల్ల రవి,బోయ రవి,అయ్యన్న, ఆంజనేయులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద నలిగిపోయిన ద్విచక్ర వాహనాలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 29 : ఒక్కోసారి ఊహించని విధంగా విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటూ ఉంటాయి. బండి ఆత్మకూరు బస్టాండులో సోమవారం ఓ విచిత్రమైన సంఘటన జరిగింది. ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఓ రైతు తన ట్రాక్టర్లో బస్టాండ్ లో ఎరువుల బస్తాలు వేసుకొని వేస్తూ ఉండగా ట్రాక్టర్ ఇంజిన్ వేడెక్కిపోయింది. ఇంజన్ బోనెట్లో నీళ్ల కోసం అని పక్కకు వెళ్లిన రైతు ట్రాక్టర్ను గేర్ లో ఉంచి ఆపు చేశాడు. నీళ్లు తీసుకొని వచ్చి బోనేట్లో నీళ్లు పోస్తుండగా, ఒకసారి గా ట్రాక్టర్ ఇంజన్ ఆన్ అయి ముందుకు దూసుకొని వెళ్ళింది. అక్కడే ఆగి ఉన్న రెండు మూడు సైకిళ్ల వైపు దూసుకుని వెళ్ళింది. దీంతో రెండు ద్విచక్ర వాహనాలు ట్రాక్టర్ కింద పడి నలిగిపోయాయి. ఈ విషయాన్ని గుర్తించిన వాహనదారులు ట్రాక్టర్ యజమానిని నిలదీశారు. జరిగిన తప్పిదాన్ని ఆ రైతు అంగీకరిస్తూ, పాడైపోయిన రెండు వాహనాలను తానే బాగు చేస్తానని ముందుకు వచ్చారు.

## పన్నులు చెల్లించి.. వడ్డీ నుండి విముక్తి పొందండి

**- వడ్డీ లేకుండా పన్ను చెల్లింపునకు జూన్ 30తో ముగియనున్న గడువు**

**- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : మొదటి అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను జూన్ 30లోపు చెల్లించి వడ్డీ భారం నుండి విముక్తి పొందాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. జూన్ 30తో మొదటి అర్ధ సంవత్సరం ముగియనున్నందున, ఇంకా బకాయిలు ఉన్న పన్ను చెల్లింపుదారులు మంగళవారం లోపు తమ బకాయిలను పూర్తిగా చెల్లించాలని సూచించారు. గడువు అనంతరం నిబంధనల ప్రకారం వడ్డీ విధించబడుతుందని తెలిపారు.

## ప్రజలకు సేవలు సులభంగా అందాలి

**- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**- ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు**




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 17 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



హోళగుంద పల్లె వెలుగు జూన్ 29 హొళగుంద మండలంలోని గజ్జహల్లి గ్రామంలో రైతులు సంప్రదాయబద్ధంగా ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయానికి శ్రీకారం చుట్టే ఈ పవిత్ర సందర్భంగా రైతులు ఎద్దులకు ప్రత్యేకంగా అలంకరణ చేసి, పూజలు నిర్వహించి, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఏరువాక పౌర్ణమి రైతుల జీవితంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పండుగ అని, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలోని రైతులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# బనవాసిలో జిల్లా స్థాయిలో ఘనంగా ఏరువాక కార్యక్రమం.

ఆదోని (పల్లె వెలుగు): జిల్లా యెమ్మిగనూరు మండలంలోని బనవాసి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయిలో ఏరువాక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ నూరుల్ కౌమార్, కర్నూలు ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి, యెమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాఘవేంద్ర చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో అతిథులు భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతులు సమృద్ధిగా పంటలు పండాలని, జిల్లాలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థనలు చేశారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో పొలాన్ని నాగలితో దున్ని నవధాన్యాలను విత్తి ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తదనంతరం ముఖ్య అతిథులు ఎల్-నినో పరిస్థితులను ఎదుర్కొనే సాగు విధానాలపై కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసి రూపొందించిన ప్రత్యేక సమాచార పుస్తకాన్ని (ఎల్-నినో బుక్లెట్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్-నినో పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు, తేమ సంరక్షణ చర్యలు, అంతర పంటల సాగు, తక్కువ వ్యవధి పంటల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, వర్షాభావ పరిస్థితులకు అనుగుణమైన పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అవలంబించి ఆదర్శంగా నిలిచిన ఐదుగురు ప్రగతిశీల రైతులను ముఖ్య అతిథులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ వినియోగం, ఎరువుల పంపిణీ విధానం, పంటల నమోదు, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించగా, ఉద్యానవన శాఖ అధికారులు ఉద్యాన పంటల ప్రోత్సాహక పథకాలు, పశుసంవర్ధక శాఖ అధికారులు పశువుల


ఆరోగ్య సంరక్షణ, టీకాల కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ(ఆర్) యెమ్మిగనూరు, ఏడీఏ(ఆర్) ఆదోని, యెమ్మిగనూరు మరియు ఆదోని మండల వ్యవసాయ అధికారులు (ఎం ఏ




ఓ) లు, ఉద్యానవన శాఖ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసి శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్ బి ఓ)లు ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ నూరుల్ కౌమార్, ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, ఎల్-నినో పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించి, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సాంకేతిక సూచనలను పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.

## వాసాపుర క్షేత్రం అత్యంత మహిమాన్వితం.... లక్ష్మీపతి స్వామీజీ.



రుద్రవరం. పల్లె వెలుగు : నంద్యాల జిల్లా రుద్రవరం మండలం లో గల శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సోమవారం ఉడిపికి చెందిన లక్ష్మీపతి స్వామీజీ (ట్యాటూ స్వామి) సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా అనేక పుణ్యక్షేత్రాలను దర్శించిన తనకు, వాసాపురంలోని శ్రీ మానస లింగేశ్వర స్వామిని తాకగానే దివ్య అనుభూతి కలిగిందని, ఈ క్షేత్రం ఎంతో మహిమాన్విత శక్తులతో వెలుగొందుతోందని స్వామీజీ పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నంతనే పరవశించి కన్నీటి పర్యంతమైన ఆయన, భక్తులకు సనాతన ధర్మంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యకులు ఎల్.వి. రంగనాయకులు, అర్చకులు వారణాసి గోపి శర్మ, శివ స్వామి, కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన తహసీల్దార్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 29 : సర్ ప్రక్రియ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పదిమంది బూతు లెవెల్ అధికారులకు బండి ఆత్మకూరు తహసీల్దార్ పద్మావతమ్మ సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ను వేగవంతంగా పూర్తి చేయాలని తాసిల్దార్ బూతులు అధికారులను ఆదేశించారు. ఓటర్ వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, వాటిని నిశితంగా పరిశీలించి డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. మండలంలో పనిచేస్తున్న పదిమంది బూతు లెవెల్ అధికారులు సర్ సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారం డిజిటలైజేషన్లో 10 శాతం కంటే తక్కువగా నమోదు చేశారని తెలిపారు. మండలంలో 38,432 మంది ఓటర్లు ఉండగా 38,196 మంది ఓటర్లకు ఎన్ని మరేషాన్ పత్రాలను అందజేశారని తాసిల్దార్ తెలిపారు. కేవలం 8046 మంది ఓటర్లకు మాత్రమే ఎనిమరేషన్ పత్రాలను డిజిటలైజేషన్ చేశారని తెలిపారు. మండలంలో 20 శాతం మాత్రమే డిజిటలైజేషన్ ప్రక్రియ జరిగిందని, పేర్కొన్నారు. బూత్ లెవెల్ అధికారులు సర్ విషయంలో అలసత్వంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేస్తామని తహసీల్దార్ పద్మావతమ్మ హెచ్చరించారు.

## భక్త జనసందోహం మధ్య మౌలాలి స్వామి జియారత్ వేడుకలు

**భక్తులతో కిక్కిరిసిన గ్రామం..పోలీసుల పటిష్ట బందోబస్తు**





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జియారత్ వేడుకలు సోమవారం ముగిశాయి. మౌలాలి స్వామి పీరు ఊరేగింపులో గాజులపల్లె గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ప్రధాన రహదారుల గుండా డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ యువకుల నృత్యాలతో మౌలాలి స్వామి పీరు ఊరేగింపు వైభవంగా ముగిసింది. ఈ వేడుకలను తిలకించేందుకు పలు జిల్లాల ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది తరలివచ్చారు. దీంతో గ్రామం అంతా జనసందోహంతో కిక్కిరిసిపోయింది. కుల మతాలు అతీతంగా భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జియారత్ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నంద్యాల వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో మహానంది ఎస్ ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి, నంద్యాల 3 టౌన్ ఎస్ఐ నాగేంద్రప్రసాద్, గడివేముల ఎస్సై



నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఎస్సైలు, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గురుప్రసాద్, పోలీస్ సిబ్బందితో కలిసి భద్రతా చర్యలు చేపట్టారు. జియరత్ వేడుకలు ఆధ్యాత్మికత, సంప్రదాయం, భక్తి భావం కలగలిపిన మహత్తర కార్యక్రమంగా నిలిచాయి. భక్తుల భారీ పాల్గొనడం, సంప్రదాయ ఊరేగింపులు, ప్రభుత్వ సహకారం, పోలీసుల భద్రతా ఏర్పాట్లు అన్నీ కలిసి ఈ వేడుకలను విజయవంతంగా ముగించాయి.

# నిర్లక్ష్యం..... నిండు ప్రాణం బలి

**ఓ అవ్వ నిర్లక్ష్యం.. అజాగ్రత్త కారణంగా ఓ నిండు ప్రాణం బలి అయిపోయింది. ఓ కన్నతల్లికి కడుపుకోతను మిగిల్చింది.**





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 29: బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాకనూరు గ్రామానికి చెందిన నాగచరణ్ (9) మృతి సంచలనంగా మారింది. ఆ దివారం కనపడకుండా పోయిన నాగచరణ్ అదే రోజు రాత్రి కుందూనదిలో శవమై కనిపించాడు. ఆదివారం అవ్వ సుబ్బమ్మ కుందూనదిలో బట్టలు ఉతికేందుకు వెళ్ళగా కూడా నాగచరణ్ వెళ్ళాడు. ఆ సమయంలో కుందూనదిలో దిగిన నాగచరణ్ తర్వాత గల్లంతయి పోయాడు. బట్టలు ఉతుకుతున్న అవ్వ ఈ విషయాన్ని గుర్తించ లేదు. ఆ పరిసర ప్రాంతాల్లో నాగ చరణ్ ఆచూకీ గురించి వెతికినప్పటికీ కనబడలేదు. ప్రమాదవశాత్తు కుందూ నదిలో పడిపోయి ఉంటాడని గమనించిన సుబ్బమ్మ భయపడి పోయింది. తర్వాత నాగచైరన్ ఆచూకీకై వారి కుటుంబ సభ్యులందరూ చుట్టుపక్కల గ్రామాల అంతా గాలింపులు నిర్వహించారు. నాగ చరణ్ ఆచూకీ తెలియకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయం నంద్యాల అడిషనల్ జిల్లా ఎస్పీ జావలళి దృష్టికి రావడంతో నాగ చరణ్ ఆచూకీ విషయంలో ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశాలు జారీ చేశారు. దీనితో నంద్యాల త్రీ టౌన్ సిఐ వేణుగోపాల్ బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. ఎస్ఐ జగన్మోహన్ తో కలిసి ప్రధాన కూడళ్ళ లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. నాగ చరణ్ ఆచూకీ తెలియకపోవడంతో గ్రామంలో ఆందోళనకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దశలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో సంచరించారని, వారి నాగచరణ్ ను ఎత్తుకుపోయి ఉంటారని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చరణ్ అవ్వ సుబ్బమ్మను విచారించారు. నాగ చరణ్ ప్రమాదవశాత్తు కుందు నదిలో పడిపోయాడని ఈ విషయం తమ వాళ్లకు తెలిస్తే తనను ఎక్కడ కొడతారు నన్న భయంతో తాను ఈ విషయాన్ని చెప్పలేదని సుబ్బమ్మ పోలీసులకు తెలిపినట్లుగా తెలుస్తోంది. ఆదివారం సాయంత్రం నుండి సిఐ వేణుగోపాల్, ఎస్సై జగన్మోహన్, ఏఎస్ఐ అక్బర్, పోలీసులు కుందూనది ప్రాంతమంతా గాలించారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో నాగ చరణ్ గ్రామానికి సమీపంలో ఉన్న వంతెన వద్ద శవమై కనిపించాడు. రాత్రికి రాత్రి నాగచరన్ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తమై నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒక్కగానొక్కకొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు ఈశ్వరమ్మ నాగార్జున బోరున విలపించారు. అవ్వ నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైపోయింది. నాగ చరణ్ ఓ ప్రైవేట్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతూ ఉన్నాడని తెలుస్తోంది. పాఠశాల సెలవు దినాలలో ఇంటిపట్టున ఉన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించకపోతే ఇలాంటి సంఘటనలే జరుగుతాయి అన్న దానికి నిదర్శనం నాగచరణ్ మృతి ఇందుకు సాక్ష్యంగా నిలుస్తూ ఉంది. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకుని అయినా పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జిల్లాకు ఆదర్శంగా రుద్రవరం ఆదర్శ పాఠశాల .

**10 వ తరగతి టాపర్స్‌కు ఘన సన్మానం.**



రుద్రవరం. పల్లె వెలుగు : నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ (ఏపీ ఎమ్మెస్ )రుద్రవరంలో 2026 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ "10వ తరగతి టాపర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమం" సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల విజయానికి కీలకంగా నిలిచిన తల్లిదండ్రుల పాత్రను గుర్తిస్తూ, వారిని ప్రత్యేకంగా వేదికపై ఆహ్వానించి సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 10 వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ. 3,000 బి. గౌరీ రెండవ బహుమతి రూ. 2,000 తనుష్క మూడవ బహుమతి రూ. 1,000 శృతి ఈ నగదు బహుమతులను విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన ఎం.డి. నజీర్ స్పాన్సర్ చేయడం పట్ల పాఠశాల కుటుంబం తరఫున ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు మాట్లాడుతూ:బి "విజయం ఒక్కరోజులో సాధించేది కాదు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల నిరంతర సహకారం సమన్వయమైనప్పుడే ఇలాంటి విశిష్ట ఫలితాలు సాధ్యమవుతాయి. నేటి విజేతలు రేపటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఈ సన్మానం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తినిచ్చి, మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహిస్తుంది" అని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతులతో ప్రోత్సహించిన ఎం.డి. నజీర్ కి అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమం ముగింపులో విజేతలకు ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. స్కూల్ చైర్మన్ ప్రసాద్,వైస్ చైర్మన్ లక్ష్మి,యువ నాయకుడు యువరాజు, గ్రామ పెద్దలు కలిసి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించడం అంటే వారి భవిష్యత్తును నిర్మించడం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, మరిన్ని విజయాల వైపు నడిపిస్తాయి అని వైస్ ప్రిన్సిపాల్ రజనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి , జనరల్ చెకప్, గుండె వైద్య చికిత్స శిబిరానికి అపూర్వ స్పందన.. జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో.





గడివేముల పల్లెవెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం గడిగరేవుల గ్రామ ప్రభుత్వ వైద్యశాల నందు ఉచిత వైద్య శిబిరం జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ శిబిరానికి కర్నూలు నుంచి అమీలియో హాస్పిటల్ వైద్య సిబ్బంది మరియు వైద్య బృందం మరియు వైద్యవిద్యార్థులు పాల్గొని గ్రామంలో సుమారు 138 పేషెంట్లకు పరీక్షలు ఉచిత నిర్వహించి టాబ్లెట్లు , మందులు, మరియు సిరప్ మొదలగునవి పంపిణీ చేశారు, ఈ ఉచిత వైద్యం శిబిరం నందు ఉచిత కంటి జనరల్ చెకప్ మరియు గుండె జబ్బుల చికిత్స శిబిరానికి అపూర్వస్పందన లభించినది . రోగులకు గుండె పరీక్షలు, కంటి పరీక్షలు మరియు ఇతర పరీక్షలు ఉచితంగా వైద్యం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూల్ అమీలియో హాస్పిటల్ డాక్టర్స్ మాట్లాడుతూ కర్నూల్ లో చాలా సంవత్సరాల పైగా అమిలియో హాస్పిటల్ నిరుపేదలకు తమ సేవలను అందిస్తుందని, ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్, ఏపీఎస్పీడీసీఎల్, చాలా ఇన్సూరెన్స్ కంపెనీలతో భాగస్వామ్యంగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగులకు రాయితీ తో పాటు క్యాష్ లెస్ సేవలు అందిస్తున్నామన్నారు, ఆర్తో, కార్డియాలజీ, ఆప్తమాలజీ ,జనరల్ సర్జరీ ,గైనకాలజీ ,జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, యూరాలజీ, నెఫ్రాలజీ, డయాలసిస్ మరియు ఎమర్జెన్సీ మెడికల్ విభాగాలలో ప్రత్యేక వైద్య బృందంతో సేవలందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి సహకరించిన గడిగిరేవుల గ్రామపంచాయతీ సెక్రెటరీ మహబూబ్ బాషా, తిరుపాడు ఐ టి డి పి నాయకుడు బివిఎన్ రాజు, జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ సిఎస్ఆర్ టీం విజయలక్ష్మి, ఇంటర్న్షిప్ వైద్య విద్యార్థులు అఫానా, శివాని, తనీషా, గ్రామంలోని రోగులకు సేవలు అందించినందుకు గ్రామ ప్రజలు వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కళాశాల డెస్కులకై లొల్లి పోలీసుల రంగ ప్రవేశం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 29: బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డెస్కు ల విషయంపై కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ విషయంపై ప్రిన్సిపాల్ వెంకటనారాయణ పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్వాపరాలురా ఈ విధంగా ఉన్నాయి. 2018 – 19 సంవత్సరంలో అప్పటి ప్రిన్సిపల్ గా ఉన్న సుంకన్న కళాశాలలోని ప్రయోగశాలలో డెస్కులను ఏర్పాటు చేసేందుకు నంద్యాలకు చెందిన రమేష్ అనే వ్యక్తికి అప్పగించారు. ఇందుకు సంబంధించి డెస్కులను ఏర్పాటు చేసేందుకు రమేష్ తో ఒప్పందం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ సుంకన్న అనుకోని విధంగా కర్నూల్ టౌన్ కళాశాలకు బదిలీ అయ్యారు. కళాశాలలో ఇనుప డెస్కులను తయారుచేసిన రమేషు అనే కాంట్రాక్టర్కు డబ్బు చెల్లించలేదు. అప్పటినుండి డబ్బు కోసం కాంట్రాక్టర్ రమేష్ కళాశాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఉన్నాడు. 15 రోజుల క్రితం రమేష్ ని పిలిపించిన లెక్చరర్లు రఘునాథరెడ్డి 10000 పదవీ విరమణ చేసిన లెక్చరర్ రామసుబ్బారెడ్డి 3000, మరో లెక్చరర్ ప్రసాదు 2000 రూపాయలను కాంట్రాక్టర్ కి ఇచ్చారు. మిగతా సొమ్మును సెప్టెంబర్లో నెలలో ఇస్తామని లెక్చరర్లు ఒప్పందం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. గతంలో కళాశాలలో పనిచేసిన సుంకన్న ఇటీవల ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. గతంలో బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలకు తయారుచేసిన ఇనుపటేబుల్ లకు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. వాటిలో నాలుగు ఇనుప టేబుల్ లను తనకు పంపిస్తే వాటికి సంబంధించిన డబ్బును తాను చెల్లిస్తానని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంపై బండి ఆత్మకూరు కళాశాల లెక్చరర్ ప్రసాదు ఓ ఆటోను పిలిపించి టేబుల్ లను ఆటోలో తరలించే ప్రయత్నం చేస్తుండగా ప్రిన్సిపాల్ వెంకట్ నారాయణ ఆటో వద్దకు చేరుకున్నారు. టేబుల్ లను తీసుకువెళ్లేందుకు ప్రిన్సిపాల్ అభ్యంతరం చెపుతూ, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు టేబుల్లను తీసుకొని వెళ్తున్నారని ప్రిన్సిపాల్ వెంకటనారాయణ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఇరువురు పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. ఈ విషయాన్ని ఎస్ఐ దగ్గరకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. అయితే టేబుల్ లను తీసుకొని వెళ్లేందుకు ఈ ఏడాది మార్చి 25వ తేదీన ఓ అంగీకార పత్రం రాసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇందుకు కమిటీ సభ్యులైన లెక్చరర్లు సుకుమార్ చంద్రపాల్ రామ్ సుబ్బారెడ్డి ప్రసాదు, సాక్షులుగా, కమిటీ చైర్మన్గా ప్రిన్సిపాల్ సుంకన్న ఓ అంగీకార పత్రం రాసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇనుప టేబుల్ లను తయారుచేసిన విషయంపై ప్రభుత్వం నుండి ఎలాంటి బడ్జెట్ మంజూరు కాలేదు కాబట్టి, వాటిలో తాను కొన్నిటిని తీసుకొని వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుగా అంగీకార పత్రములు రాసుకున్నారు. కళాశాలలో ఏర్పడిన చిన్నపాటి సమస్యను సిబ్బందితో కలిసి పరిష్కరించుకోవాల్సిన ప్రిన్సిపల్ ఈ విషయాన్ని పోలీసుల దాకా తీసుకొని వెళ్ళిన విషయాన్ని కళాశాల సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారు



కంపు కొడుతున్న కళాశాల

బండి ఆత్మకూరులోని ప్రభుత్వ కళాశాల పరిసరాలు దుర్గంధాన్ని వ్యాపింప చేస్తున్నాయి. కళాశాల మైదానంలో చెత్త కుప్పలు, కంప చెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ ప్రాంతంలోని కొందరు ప్రజలు కళాశాల మైదానాన్ని బహిర్భూమిగా వినియోగించుకుంటున్నారు. వర్షం పడినప్పుడు అంత ఈ ప్రాంతం కంపు కొడుతూ ఉంది. మూడు నెలలుగా కళాశాలలో ఇదేవిధంగా ఉన్నప్పటికీ ఈ విషయంపై ప్రిన్సిపల్ ఏ మాత్రం చర్య తీసుకోవడం లేదు. కళాశాలకు సంబంధించిన మరుగుదొడ్ల మరమ్మతులకు నోచుకోవడం లేదు. మినరల్ వాటర్ ప్లాంట్ చెడిపోయి మూడు నెలలు అయినప్పటికీ మరమ్మతులు చేయించడం లేదు. కళాశాల లోని విద్యార్థులు బయటి నుండి నీళ్లు తెచ్చుకుంటూ దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ప్రయోజనం మాత్రం శూన్యం. మినరల్ వాటర్ ప్లాంట్, కళాశాల మైదానం మరమ్మతుల కొరకు ప్రిన్సిపాల్ గ్రామంలోని పలువురు నాయకులను ఆశ్రయిస్తూ ఉండటంతో నాయకులు సైతం ప్రిన్సిపాల్ పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. కళాశాల గురించి పత్రికలలో లేనిపోని కథనాలు వస్తూ ఉంటాయి. వాటి గురించి ఏమాత్రం పట్టించుకోవద్దు టేక్ ఇట్ ఈజీ అని లెక్చరర్ లకు ప్రిన్సిపాల్ ఇటీవల కాలంలో హితబోధ చేయడం కొసమెరుపు.

# 'ఎస్ఐఆర్' ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలి

**- 17 మంది నూతన అదనపు ఏఈఆర్వోలకు అవగాహన కార్యక్రమం**
**- కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో అదనపు సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్వోలు) కీలక పాత్ర పోషించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. నూతనంగా నియమితులైన 17 మంది అదనపు ఏఈఆర్వోలకు సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. సూపర్వైజర్ల సహకారంతో బీఎల్వోలకు అవసరమైన మార్గనిర్దేశం చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ప్రక్రియ పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఓటర్లలో అవగాహన కల్పిస్తూ, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రక్రియ పూర్తి చేయకపోతే భవిష్యత్తులో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల ఓటర్లను చైతన్యపరుస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఆర్వోలు, అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, కార్యదర్శి నాగరాజు, ఇన్చార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఎంఈ గిరిరాజ్, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కును నిర్వీర్యం చేస్తే ఊరుకోం.. కూటమి ప్రభుత్వ హామీలు నీటి మూటలేనా?

**☛జూలై 3న జరిగే రాష్ట్రవ్యాప్త ధర్నాను జయప్రదం చేయండి.**

**☛ఉమ్మడి కార్మిక సంఘాల పిలుపు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. "విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు" అని, దానిని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఉమ్మడి కేంద్ర కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నమ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని మండిపడ్డారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో ఈనెల 8న జరిగిన ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 10కి చేరిందని, మరో ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 35 ఏళ్లలో లేని విధంగా ఇప్పుడు ప్రమాదాలు జరగడానికి ఫ్యాక్టరీలో కాలం చెల్లిన యంత్రాలను మార్చకపోవడమే కారణమన్నారు. ఫ్యాక్టరీని మూసివేయాలనే కుట్రతోనే పాలకులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.





?కనీసం 40 వేల మంది కార్మికులు అవసరమైన చోట కేవలం 7,000 మందితోనే వెట్టిచాకిరీ చేయిస్తున్నారని మండిపడ్డారు. వేల కోట్ల ఆదాయాన్నిచ్చే విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించకుండా, 'మిట్టల్' లాంటి ప్రైవేటు కంపెనీలకు కేటాయించడం దారుణమన్నారు. కరోనా సమయంలో దేశానికి ఉచితంగా ఆక్సిజన్ అందించిన ఉక్కు కార్మికుల త్యాగాలను ప్రభుత్వాలు మరచిపోవడం సిగ్గుచేటన్నారు. ప్రమాద బాధితులను పరామర్శించాల్సింది పోయి, మృతుల కుటుంబాలను పాలకులు హేళనగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 1 కోటి, గాయపడిన వారికి రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన యంత్రాల స్థానంలో నూతన సాంకేతికతను తీసుకురావాలని, తక్షణమే సొంత గనులు కేటాయించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉక్కు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల (జూలై) 3వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఉమ్మడి కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ ధర్నా కార్యక్రమాల్లో కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సి ఐ టి యు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ధనుంజయ్ పట్టణ అధ్యక్షులు డి. శ్రీనివాసులు,వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాముడు,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి నరసింహస్వామి కళ్యాణకట్ట తలనీలాల టెండర్ రూ. 2.03 కోట్లు



బేతంచెర్ల జూన్ 29 (పల్లెవెలుగు ) శ్రీ మద్దులేటి నరసింహస్వామి దేవస్థానం కళ్యాణకట్టలో భక్తులు సమర్పించిన తలనీలాలు సేకరించుకునే హక్కు లైసెన్స్ను 2026–27 సంవత్సరానికి రూ. 2,03,94,000/– లకు సంజయ్ ఎంటర్ప్రైజెస్, మైదుకూరు, కడప జిల్లా వారు దక్కించుకున్నారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు వ–టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఇ. రమేష్ పర్యవేక్షణలో జరిగిన బహిరంగ వేలంలో నలుగురు డిపాజిట్ చెల్లించి పాల్గొనగా, సంజయ్ ఎంటర్ప్రైజెస్ వారు అత్యధికంగా రూ. 2.03 కోట్లు పాడరు. వ–టెండర్కు ఎవరూ దాఖలు చేయలేదు. సీల్డ్ టెండర్లో 6 దరఖాస్తులు రాగా, వాటిలో అత్యధిక కోటి రూ. 1,90,25,000/– గా ఉంది. బహిరంగ వేలం, సీల్డ్ టెండర్ రెండింటిలోనూ అధిక మొత్తం రూ. 2,03,94,000/– కావడంతో సంజయ్ ఎంటర్ప్రైజెస్కు టెండర్ ఖరారు చేసినట్లు ఉపకమీషనర్ తెలిపారు 2025–26 సంవత్సరానికి ఈ టెండర్ రూ. 1,85,40,000/– లకు వెళ్లగా, ఈసారి రూ. 18,54,000/– అధికంగా వచ్చింది. ఈ లైసెన్స్ 2026 జూలై 1 నుండి 2027 జూన్ 30 వరకు అమలులో ఉంటుందని తెలిపారు.



# దోమల నివారణకు పటిష్టమైన చర్యలు

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం ఆయన వీకర్ సెక్షన్ కాలనీ – 2 లో అబేట్ ద్రావణ పిచికారీని పరిశీలించారు. అంతకన్నాముందు బుధవారపేట వద్ద 6వ శానిటేషన్ డివిజన్ మస్టర్ను తనిఖీ చేశారు. కే.సి. కెనాల్, దేవనగర్, ఇందిరమ్మ కట్ట, చెన్నమ్మ సర్కిల్, ఎల్కూర్ బంగ్లాస్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం సెట్కూర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. లార్వా ఉత్పత్తి 39 మంది ప్రత్యేక సిబ్బంది, 10 యంత్రాలతో స్ప్రేయింగ్, ఫాగింగ్లను చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి వీధిలో ఉదయం పూట అబేట్ ద్రావణం పిచికారీ చేస్తున్నామని, ఈ ప్రక్రియ ప్రతి వీధిలో పది రోజులకు ఒకసారి జరుగుతుందన్నారు. మధ్యాహ్నం సాయంత్రం మలాథియాన్ ద్రావణ ఫాగింగ్ రెండు వారాలకు ఒకసారి చేపట్టడం జరుగుతుందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సినియర్ ఎండమాలజిస్ట్ సత్యనారాయణ, సానిటరీ సూపర్వైజర్ రమేష్, ఇంస్పెక్టర్లు జిలానీ, ఫరూక్, అలీంబాష, తదితరులు పాల్గొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 105 ఫిర్యాదులు..

● ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ.. ● చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా.. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 29-06-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

# రుద్రవరంలో ఘనంగా మౌలాలి స్వామి జార్తులు







రుద్రవరం.పల్లె వెలుగు : మండల కేంద్రమైన రుద్రవరంలో సోమవారము మౌలాలి స్వామి జార్తులు భక్తులు ఘనంగా నిర్వహించారు. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని మూడవరోజు సాంప్రదాయ బద్ధంగా మౌలాలి స్వామి జార్తులు నిర్వహించారు. ఇందులో భాగంగా మౌలాలి స్వామికి భక్తులు వెండి అభరణాలు, పూల సూచికాలు మేళతాళాలతో తరలించుకు వచ్చి స్వామివారికి సమర్పించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. రాత్రంతా గ్రామంలో చావిడి నిర్వాహకులు భక్తులు మేళతాళాలతో మౌలాలి స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంలో భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామోత్సవంలో మౌలాలి స్వామిని భక్తులు కనుల విందుగా తిలకించారు. జార్తల సందర్భంగా చావిడి నిర్వాహకులు పలువురు పెద్దలు భక్తుల సహకారంతో గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**రోగుల సమస్యలపై నేరుగా ఆరా, అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు.**







ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 29 పల్లె వెలుగు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మికంగా తనిఖీ చేశారు సోమవారం నాడు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితనిఖీ చేసి వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరైన వైద్యం అందుతున్నదా? వైద్యులు, సిబ్బంది సకాలంలో స్పందిస్తున్నారా? మందులు అందుబాటులో ఉన్నాయా? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? అని రోగులు, వారి కుటుంబ సభ్యులను నేరుగా ప్రశ్నించి సమస్యలను తెలుసుకున్నారు. రోగులు తెలిపిన సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సంబంధిత వైద్యాధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల సేవలు, రోగుల పట్ల సిబ్బంది వ్యవహారశైలిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను కార్యాలయానికి పరిమితం కాకుండా నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆకస్మిక తనిఖీ ఆసుపత్రి సిబ్బందిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలనే చైతన్యాన్ని ఆమె తీసుకొచ్చారు.డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేర నివారణ లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్.

**రోడ్డు ప్రమాదాల నివారణ.... నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు.**





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్ జిల్లావ్యాప్తంగా విసిబుల్ పోలీసింగ్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో ముఖ్యమైన కూడలిలో, రద్దీ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించడంతో పాటు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనదారులు స్వీయ క్రమశిక్షణతో రహదారి నియమాలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు కొంతవరకు నివారించవచ్చునన్నారు. మోటార్ సైకిల్ పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని, ఇది చట్టరీత్యా నేరమని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్ ,ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకెన్ డ్రైవ్) వంటి నిబంధనలు ఉల్లంఘించరాదు. రోడ్డు భద్రత నియమాలు కేవలం జరిమానాల కోసం కాదని, మీ కుటుంబ సభ్యుల కోసం మీరు సురక్షితంగా మీ గమ్యస్థానాలు చేరుకునేలా చేయడమేనని పోలీసులు గుర్తు చేస్తున్నారు.

# ప్రతి ఇంటికి నాణ్యమైన వైద్య సేవలే రెడ్ క్రాస్ లక్ష్యం.

**"మీ ఇంటికి మీ డాక్టర్" ప్రాజెక్టు అమలు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మీ ఇంటికి మీ డాక్టర్" (మొబైల్ మెడికల్ యూనిట్) ప్రాజెక్టు అమలు కమిటీ సమావేశం నంద్యాల కేసీ కెనాల్ కాంపౌండ్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు మరియు ప్రాజెక్టు అమలు కమిటీ చైర్‌పర్సన్ రాజకుమారి గణియా అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ సమావేశంలో ప్రాజెక్టు ప్రభావాన్ని అంచనా వేయడంతో పాటు, దాని విస్తరణ, సమర్థవంతమైన అమలు కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టు పురోగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు, అవసరమైన మందులు అందించడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

ఆర్ ఇ సి లిమిటెడ్ సంస్థ వారి సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) సహకారంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా 2026 మార్చి 26 నుంచి జూన్ 15 వరకు తొలి మూడు నెలల్లో బండి ఆత్మకూరు మండలంలో మొత్తం 6,472 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు..ప్రతి ఇంటికి నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకుంటూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి రెడ్ క్రాస్ సంస్థ కట్టుబడి పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రెటరీ వజ్రాల శ్రీకాంత్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ మేనేజర్ నారాయణ రెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ మహబూబ్ బాషా, ప్రాజెక్టు వైద్యులు డాక్టర్ కమల్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ అరుణకుమారి, ఇతర సభ్యులు, ప్రాజెక్టు సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు ముమ్మర చర్యలు.

**ప్రతి వార్డులో ప్రత్యేక స్ప్రేయింగ్, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి వార్డులో ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ ఉద్యోగులు, వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో దోమల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వార్డులో ఫాగింగ్ యంత్రాలు, స్ప్రేయర్ల ద్వారా దోమల నివారణ మందులను పిచికారీ చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. మురుగు కాల్వలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, కాలనీలు, సచివాలయ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్ప్రేయింగ్ చేపట్టాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్యమే ప్రధానమని పేర్కొంటూ, సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ప్రతి వార్డులో దోమల నివారణ చర్యలు నిరంతరాయంగా కొనసాగించి, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తం.

**☛కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.**

**☛ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.**



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్క రించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ వారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారు సోమవారం ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతు లను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ వారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) నరసరావుపేట ఆర్మీ అకాడ మీలో శిక్షణ పొందుతున్న నా ఇద్దరు కుమారులకు పరిచయ మైన తిరుమలేశు, మాలవతి కిషోర్‌లు రైల్వే శాఖలో ఆర్‌పీఎఫ్ గ్రూప్-డి, గ్రూప్-సి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చి రూ. 36 లక్షలు తీసు కుని మోసం చేశారని పత్తికొండ మండలం , హోసూరు గ్రామానికి చెందిన శివారెడ్డి ఫిర్యాదు చేశారు.

2) ఓర్వకల్లు మండలం , పూడి చెర్ల గ్రామం సమీపంలోని 3 ఎక రాల 15 సెంట్ల భూమిని అమ్ముతా మని నమ్మించి డబ్బులు తీసుకుని మోసం చేసిన ఒక మహిళ పై చర్య లు తీసుకోవాలని కర్నూలు మం డలం, పసుపుల గ్రామానికి చెంది న మహబూబ్ బాషా ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని ఈ సంధ ర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, ఇస్మాయిల్ , మస్తాన్ వలిలు పాల్గొన్నారు.

